



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

బుధవారం 24 సెప్టెంబర్ 2025 పేజీలు 9


## ప్రజాధనం రోడ్డుపాలు...



మణికొండ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23)ః మణికొండ మున్సిపల్‌లోని రోడ్లు అంతంత మాత్రంగా వేయడం వలన ప్రజాధనం రోడ్డుపాలు అవుతుందని బిఆర్ఎస్ పార్టీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు గోరుకంటి విఠల్ అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని పుప్పాలగూడ బిగోనియా అపార్ట్‌మెంట్ కూడలిలో రహదారి కాస్త దెబ్బతిన్న మాట వాస్తవం కాని ఆ చిన్నపాటి మరమ్మత్తులు చేయకుండా ఆద్యంతం మంచిగా ఉన్న రోడ్డును మొత్తంగా పెకిలించి కొత్త రోడ్డు వేసే ప్రయత్నంలో మతలబు ఏంటోనని, ఇలా చే స్తే ప్రజల సోమ్ము రోడ్డు పాలు అవ్వడం మించి మరేమి లేదు అన్నారు. ఇలాగే ప్రజాధనం వృధా కాకుండా చర్యలు చేపట్టవలసిన అవసరం ప్రతి ఒక్కరిపైన ఉందని ఎవ రి ఒత్తిడి వలన, ఎవరి ప్రోద్భలంతో కొనసాగిస్తూన్నారో తెలపాల్సిన భాద్యత ఎంతైనా ఉందని స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు అధికారులకు డిమాండ్ చేస్తున్నారు.

# వర్షాలు కురిసే... పంటలు నీటిలో మునిగే

▶▶ పాడైన పంటలను సర్వే చేసి ఆదుకోవాలి ▶▶ ప్రభుత్వానికి పెద్దేముల్ రైతుల వినతి

పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23)ః నెల రోజుల పాటు కురుస్తున్న భారీ వర్షాలకు పెద్దేముల్ మండలంలో పంటలు నీటిలో మునిగి పాడైపోతున్నాయి. చెరువులు, కుంటలు నీటితో కళ కళలాడుతున్నాయి. వాగులు వంకలు పోంగి పోర్లు తున్నాయి. పంటల్లో నీరు చేరి పూర్తిగ పాడవుతున్నాయి. వెంటనే ప్రభుత్వం పాడైన పంటలపై సర్వే చేయించి ఆదుకోవాలని పెద్దేముల్ మండలంలోని తట్టెపల్లి, పెద్దేముల్, గాజీపూర్, ఇందూరు, మంబాపూర్,ఖాణాపూర్,నర్సపూర్, గోపాల్‌పూర్, నాగులపల్లితో పాటు పలు గ్రామాల రైతులు కోరుతున్నారు. భారీ వర్షాలకు చేతికి వచ్చిన పెసర, మినుము, సోయ పంటలు నీటిలో మునిగి చేయ్యి జారి పాయాయని, కనీసం పెట్టుబడులు కాదు , పెట్టిన విత్తనం కూడ వెల్లె పరిస్థితి లేదని పలు గ్రామాల రైతులు వాపోతున్నారు . ఇప్పటికి కురుస్తున్న వర్షాలకు కంది పంటలు నిలువుగా ఉండి పోవడం, పత్తి పంటలు పూతలు రాలడం, కాయలు



మురిగి పోవడంతో రైతులు లబోదొబో మంటున్నారు. కనీసం పెట్టిన పెట్టుబడులు వచ్చే నమ్మకం లేదని వాపోతున్నారు. సుమారు నెల రోజుల పాటు ఎడతెరపు లేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలోని తట్టెపల్లితో పాటు పలు గ్రామాలల్లో పంటలు అధికంగా వర్షాలకు పాడైన కనీసం వ్యవసాయ అధికారులు వచ్చి చూసిన దాఖలాలు లేవని, ప్రభుత్వం వెంటనే స్పందించి పాడైన పంటలకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా పంటలు పాడయ్యాని రైతన్నలు వాపోతున్నారు.



కాంగ్రెస్ ప్రజాప్రభుత్వంలో

## అర్హులందరికి సంక్షేమ ఫలాలు

### నందిగామ మండలంలో వివిధ అభివృద్ధి పనుల భూమిపూజలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నందిగామ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 23): ఇందిరమ్మ రాజ్య స్థాపనే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని షాద్‌నగర్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగసంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు.

4 లో

## కేసులలో కన్వెక్షన్ శాతన్ని పెంచుటకు, పోలీస్ అధికారులు క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ చేయాలి

**- జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి**




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23):** కేసులలో కాన్వెక్షన్ శాతాన్ని పెంచుటకు, పోలీస్ అధికారులు క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ చేయాలని జిల్లా ఎస్పీ కే.నారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో జిల్లా పోలీస్ అధికారులందరితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి ముందుగా జిల్లా నందు నమోదు అయిన కేసుల వివరాలను మరియు పెండింగ్ కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. మిగతా 3లో

# గాలిని కలుషితం చేస్తున్న సీసం బట్టి పరిశ్రమలు

▶▶ రసాయనాల పొగతో జల్ పల్లి ప్రాంతానికి ప్రమాదం ▶▶ సీసం బట్టి పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23): ప్రజలు తినే ఆహారం కలుషితం, త్రాగే నీరు కలుషితం, ఇలా అన్ని కలుషితమైతే మానవ ఆరోగ్యానికి తీవ్ర ముప్పు కలుగుతుంది. దీంతోపాటు కొంత మంది స్వచ్ఛమైన గాలిని కూడా కలుషితం చేస్తూ, పర్యావరణానికి హాని కలిగిస్తూ, స్థానికంగా ఉన్న ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు. జల్ పల్లి మున్సిపల్ ప్రాంతంలో వివిధ కంపెనీలకు చెందిన పరిశ్రమలు ఉన్నాయి. అందులో కొన్ని ప్రజలకు ఉపయోగకరంగా నడుస్తున్న, మరికొన్ని ఇతర వినియోగాల కోసం నడుస్తున్నాయి. అలాగే కొన్ని పరిశ్రమలు ప్రజల ప్రాణాలతో చెలగాటం కూడా ఆడుతున్నాయి. అలాంటి వాటిలో బ్యాటరీ పరిశ్రమలు, సీసం బట్టి పరిశ్రమలు. వీటి ద్వారా వెలువడే రసాయనిక వ్యర్థాలతో కూడిన పొగ గాలిలో కలిసి పర్యావరణానికి ఎంతో హాని కలిగిస్తున్నాయి. మిగతా 2లో



## నూతనంగా షాద్ నగర్ 16 వ అదనపు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఎంపికైన ఎం చంద్రశేఖర్ రెడ్డి



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:23): మండల పరిధిలోని పిర్జాపుర్ గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది ఎం చంద్రశేఖర్ రెడ్డి నీ నూతనంగా డైరెక్ట రెట్ ఆఫ్ ప్రాసిక్యూషన్ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఎంపికై నందుకు మా మండ లానికె వన్నె తెచ్చిన చంద్రశేఖర్ రెడ్డి కి గుట్టం పల్లి ఇరాని జంగయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం నాడు ప్రముఖ న్యాయవాది ఎం చంద్రశేఖర్ రెడ్డి స్వగృహంలో కలసి గుట్టం పల్లి, గ్రామస్థులు, పిర్జాపుర్ ఏర్రగొమ్ము నర్సింలు లు శాలువాలు కప్పి పూల బొకే ఇచ్చి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా సన్మానించి, సత్కరించారు. అనంతరం జంగయ్య మాట్లాడుతూ ప్రముఖ న్యాయవాది గా 30 ఏళ్లకు పైబడి అభాగ్యులకు ఎనలేని కృషి చేశారని ఆయన కొనియాడారు. మా జిల్లేడు-చౌదరి గూడెం మండలానికి వన్నె తెచ్చిన చంద్రశేఖర్ రెడ్డి కి మండల ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం బండి గోపాల్ మాట్లాడుతూ షాద్ నగర్ లో నీ 16 వ అదనపు జిల్లా కోర్టు కు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవి సీనియర్ న్యాయవాది ఎం చంద్రశేఖర్ రెడ్డి నీ నూతనంగా ఎంపిక చేసిన మన ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకర్ కు, సీనియర్ న్యాయవాది ఎం చంద్రశేఖర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. దాదాపు 30 ఏళు ్లగా న్యాయవాది వృత్తిలో అతను ఎన్నో సేవలు మరువలేనివి అని ఆయన అన్నారు. న్యాయవాద వృత్తిలో మంచి పేరు తెచ్చుకున్న రని ఆయన తెలిపారు. ప్రస్తుతం పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఎంపికై తన విధులు నిర్వహిస్తున్నారు. ఈ మూడు సంవత్సరాలు కూడా అందరి అభిమానాన్ని, మన్నన లు పొందాలని, పేద వర్గాలకు ఆశాజో తి గా వెలుగొందలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది ఇంజమూరి నర్సింలుపిర్జాపుర్ ఎల్లగొమ్ము నర్సింలు, గుట్టం పల్లి ఇరణీ గోపాల్, లెక్చరర్ చిన్న చెన్నయ్య, పెద్ద కూర్వా రమేశ్, కావాలి మల్లేశ్, చిన్న కూరవా శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు.

# టిడబ్ల్యుజెఎఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

**-నందిగామ మండల టిడబ్లుజెఎఫ్ నాయకుల పిలుపు**



నందిగామ, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 23): హక్కుల సాధన, సమస్యల పరిష్కారానికై జర్నలిస్టులంతా సంఘటితం కావాలని నందిగామ మండల టిడబ్లుజెఫ్ నాయకులు దార్ల యాదయ్య కోరారు. పాలకుల ఉదాసీనత మూలంగా మండలస్థాయిలో అనేక వ్యయప్రయాసలకోర్చి పనిచేస్తున్న జర్నలిస్టులు ఉద్యోగభద్రత కరువై, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమై ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. అంతేగాకుండ పత్రికల యాజమాన్యాల పట్టింపులేని ధోరణి, ప్రభుత్వాల ఉదాసీనత మూలంగా జర్నలిస్టు కుటుంబాలకు హెల్త్‌కార్డులు, ఆరోగ్యభీమా వంటి సంక్షేమ పథకాలకు నోచుకోవడం లేదన్నారు. ఈనెల 26న రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల కేంద్రంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ తృతీయ మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. నందిగామ మండల కేంద్రంలో టిడబ్లుజెఫ్ నాయకులతో కలిసి మంగళవారం దార్ల యాదయ్య మాట్లాడుతూ విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించడంలో జర్నలిస్టుల కృషి ఎనలేనిదన్నారు. ఈనెల 26న కందుకూరులో జరిగే టీడబ్ల్యూజేఎఫ్ మహాసభలను విజయవంతం చేసేందుకు జర్నలిస్టులందరూ భారీ సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టిడబ్లుజెఎఫ్ నాయకులు సార రవికుమార్, శ్రీహరి గౌడ్, సందీప్, చంద్రశేఖర్, వెంకటేష్ గౌడ్, అగ్గి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గాలిని కలుషితం చేస్తున్న సీసంబట్టి పరిశ్రమలు



**మొదటిపేజీ తరువాయి...** ఈ పరిశ్రమల ద్వారా వచ్చే కలుషితమైన వాయువు స్థానిక ప్రజలకు శ్వాస కోస సమస్యలతో పాటు గుండె జబ్బు లాంటి ప్రమాదకరమైన రోగాలకు ఆహ్వానం పలుకుతున్నాయి. జల్ పల్లి చుట్టూ వెలసిన ఇలాంటి పరిశ్రమలకు అనుమతులు ఉండవు, అడిగే వారు ఉండరు. ఇంకేమి వారు ఆడిందే ఆట పాడిందే పాట. ప్రజల ప్రాణాలంటే వారికేమవసరం అన్నట్టుగా వ్యవహరించడం గమన్హారం. వారికి కొంతమంది నాయకులు, అధికారులు సైతం అండగా ఉన్నారనే విమర్శలు కూడా ఉన్నాయి. ఈ బ్యాటరీ, సీసంబట్టీలు లిథినియం, యాసిడ్, సీసం ను కరిగించి ఇతర ఉత్పత్తులకు ఉపయోగిస్తారు. ఇలాంటి పరిశ్రమల ద్వారా విషపూరిత వ్యర్థ జలాలు, ఘన వ్యర్థాలతో పాటు గాలిలోకి సల్ఫర్ డయాక్సైడ్ వంటి అస్థిర సమ్మేళనాల రూపంలో వ్యర్థాలను ఉత్పత్తి చేసి, ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తాయి. దీని కారణంగా వృద్ధులు, చిన్నారులు సైతం వారికి తెలియకుండానే శ్వాస కోస సమస్యలతో బాధపడుతున్నారు. ప్రజలకు హాని కలిగిస్తున్న ఇలాంటి పరిశ్రమలపై మున్సిపల్ అధికారులు ప్రత్యేక చొరవ చూపి వెంటనే అక్కడి నుండి సీసం బట్టి, బ్యాటరీ పరిశ్రమలను తొలగించే విధంగా కృషి చేయాలని జల్ పల్లి ప్రజలు కోరుతున్నారు.



అక్రమంగా అనుమతులు లేకుండా కొనసాగిస్తున్న సీసంబట్టి, బ్యాటరీ పరిశ్రమలపై చర్యలు తీసుకుంటాం. జల్ పల్లి మున్సిపాలిటీ స్వచ్ఛధనానికి, పర్యావరణానికి హాని కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు. స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే మున్సిపల్ అధికారుల లక్ష్యం. బి వెంకట్రామ్, జల్ పల్లి మున్సిపల్ కమిషనర్.



కాలుష్యం వెదజల్లే పరిశ్రమలతో జల్ పల్లి ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పరిశ్రమల పేరుతో సీసంబట్టిలు, బ్యాటరీ రీసైక్లింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని, రసాయనిక వ్యర్థాలను విడుదల చేస్తున్నారు. దీంతో జల్ పల్లి ప్రాంత ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారు. ఇలాంటి పరిశ్రమలపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. యంజల అర్జున్ జల్ పల్లి ప్రాంత నివాసి

## వికలాంగులకు కొత్త పింఛన్ మంజూరు చేయాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 23): వికలాంగులకు కొత్త పింఛన్ రూ.6వేలు మంజూరు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేధిక జిల్లా కమిటీ సభ్యులు కాసాల యాదయ్య, డివిజన్ అధ్యక్షులు బోడ శ్రీనివాస్‌లు మంగళవారం చేవెళ్ల ఆర్డీవో కార్యాలయం ఏవో రాజశేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....కాంగ్రెస్ ఎన్నికల ముందు వికలాంగులకు రూ.6వేలు, వితంతువులకు రూ.4వేలు పెంచుతామని హామీ ఇచ్చారని అధికారంలోకి వచ్చి 21నెలలు అవుతున్న పింఛన్ పెంచకపోవడం దారుణమన్నారు. ప్రజాపాలన పేరుతో ప్రతి లబ్దిదారుని నుంచి దరఖాస్తులు స్వీకరించారన్నారు. కొత్త పింఛన్ కోసం లబ్దిదారులు ఎదురుచూస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. 2025-26బడ్జెట్‌లో ప్రభుత్వం చేయూత పింఛన్ కోసం నిధులు కేటాయించలేదన్నారు. పింఛన్ పెంపు, కొత్త పింఛన్ మంజూరు చేయాలని, లేనిపక్షంలో జిల్లా కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు కుమార్, రజినికాంత్ తదితరులు ఉన్నారు.

## వ్యక్తి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23):వ్యక్తి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బీహార్ రాష్ట్రానికి చెందిన సీమ అన్సారీ, తన భర్త ఖాసీం అన్సారి (42) తో కలిసి ఆరు సంవత్సరాల క్రితం జీవనోపాధి కోసం స్వగ్రామం నుండి శ్రీరామ కాలనీకి వలస వచ్చారు. జల్ పల్లిలో ఓ ప్లాస్టిక్ కంపెనీలో లేబర్ గా పనిచేస్తున్నారు. ఈనెల 10న ఆమె భర్త ఉదయం 9 గంటలకు పనికి వెళుతున్నాను అని చెప్పి ఇంటి నుండి బయటకు వెళ్లి, రాత్రి 12 గంటల వరకు తిరిగి రాలేదు. ఈ విషయంపై సీమ ప్లాస్టిక్ కంపెనీ యజమాని మతిన్ కు ఫోన్ చేయగా, తన భర్త పనికి రాలేదని కంపెనీ యజమాని తెలిపాడు. దీంతో సీమ అన్సారి తన భర్త గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో, పహాడి షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వద్దుడి మృతి



కొత్తూర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 23): కొత్తూర్ మండల కేంద్రం నుండి తిమ్మాపూర్ వెళ్ళే రహదారిలో 44 నెంబర్ జాతీయ రహదారిపై పెంజర్ల ఎక్స్‌రోడ్ సమీపంలో సోమ వారం రాత్రి 9గంటల సమయంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని సుమారు 65 యేండ్ల వృద్ధుడు మృతిచెందినట్లు కొత్తూర్ సి.ఐ నర్సింహ్మారావు తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం కొత్తూర్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టే బుల్‌గా పనిచేస్తున్న పెద్ద జంగని శిరంజన్ ఇదే పోలీస్ స్టేషన్‌లో ఏఆర్ కానిస్టేబుల్ పవన్‌లు పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తుండగా మంగళవారం ఉదయం 6-30 గంటల సమయంలో కొత్తూర్ నుండి తిమ్మాపూర్ వైపు వెళ్ళే జాతీయ రహదారిపై పెంజర్ల ఎక్స్‌రోడ్డు దాటిన తర్వాత బస్‌స్టాండ్ సమిపంలో గుర్తుతెలియని వృద్ధుడు రోడ్డుమీద తీవ్ర రక్త గాయాలతో పడివున్నట్లు గుర్తించారు. సదరు వృద్ధుడు రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తుండగా ఒక గుర్తుతెలియని వాహనం అతనిని ఢీకొని పైగా వెళ్ళడంతో వృద్ధుడి నడుము క్రింది భాగంలో, కుడి కాలిపై తీవ్రమైన రక్త గాయాలై సంఘటనా స్థలంలోనే మృతి చెందడం జరిగిందని సి.ఐ వివరించారు. ఈమేరకు మృతదేహాన్ని 108 అంబులెన్స్ ద్వారా షాద్‌నగర్ సి.హెచ్.సి ఆసుపత్రికి తరలించి కానిస్టేబుల్ శిరంజన్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ నర్సింహ్మారావు వివరించారు.

# కేసులలో కన్విక్షన్ శాతన్ని పెంచుటకు,
# పోలీస్ అధికారులు క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ చేయాలి



మొదటిపేజీ తరువాయి...

అనంతరం జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి మాట్లాడుతూ....ముఖ్యంగా లాంగ్ పెండింగ్ కేసులను వెంటనే పూర్తి చేయాలని, అట్టి కేసులను డిఎస్పి మరియు ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులు దృష్టి సారించాలని, నేర నియంత్రణలో మరియు నేర పరిశోధనలో సిసి కెమెరాల ప్రాధాన్యత చాలా వరకు ఉంటుంది,కాబట్టి ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో ప్రజలకు అవగాహనా కల్పించి సిసి కెమెరాల ఏర్పాటు చేయాలనీ చెప్పారు. పోక్సో కేసులలో ఇన్వెస్ట్ గేషన్వెంటనే పూర్తి చేసి చార్జ్ షీట్ వేయాలి అని సూచించారు. ఇతర రాష్ట్రాలల నుండి వచ్చే వ్యక్తులకు రూమ్‌లు అద్దెకు ఇచ్చే ముందు ఇంటి యజమానులు వారి అడ్రెస్‌లను PAN, Adhar, Driving Licence. ఫోన్ నంబర్స్ మొదలయిన వాటితో నిర్ధారించుకోవాలి అని తెలిపారు. ఎన్బి డబ్ల్యూలు పెండింగ్ లేకుండా చూడాలని తెలిపారు. రౌడీ షీటర్స్ పైన ప్రత్యేక దృష్టి పెట్టి వారికి కౌన్సెలింగ్‌లు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు.పోలీస్ స్టేషన్‌లలో నమోదైన గ్రేవ్ కేసులలో నిందితులకు తప్పని సరిగా శిక్ష పడే విధంగా పోలీస్ అధికారులు ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు.

**పోలీస్ అధికారులకు శిక్షణ:**

జిల్లాలో నమోదైన కేసులలో conviction శాతన్ని పెంపొదించుటకు మరియు క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ చేయుటకు మంగళవారం పి .రాములు పిపి (రిటైర్డ్)తో జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్‌హెచ్‌ఓలకు మరియు కోర్ట్ డ్యూటి ఆఫీసర్లకు ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. ఇట్టి సెమినార్‌లో పోలీస్ అధికారులకు క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ చేసే విధానం పైన మరియు కేసులలో కన్విక్షన్ శాతన్ని పెంచుటకు చేయాల్సిన విషయాలపైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి.రాములు నాయక్,తాండూర్, పరిగి, వికారాబాద్ డిఎస్పిలు బాలకృష్ణారెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ఇన్స్పెక్టర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ అధికారులు, జిల్లా ఎస్ఐ అధికారులు,ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

**: అదనపు కలెక్టర్ రాధిక గుప్తా**

- **ఆటపాటలతో చదువు నేర్పితేనే బలమైన భవిష్యత్తు**
- **చిన్నారులతో ముచ్చటించిన అదనపు కలెక్టర్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23):** చిన్నారులకు పరిశుభ్రమైన, రుచికరమైన ఆహారం అందించడమే కాకుండా ఆటపాటలతోపాటు చదువు నేర్పించాలన్నారు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా.పోషన్ భీ- పడాయి భీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం శామీర్ పేట మండలంలోని ఆలియాబాదు అంగన్‌వాడీ కేంద్రంను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారికి సమయానికి పౌష్టికాహారం అందేలా చూడాలని సూచించారు. చిన్నారులతో ముచ్చటించిన అదనపు కలెక్టర్ వారి ఆటపాటలను ఆస్వాదిస్తూ సంతోషం వ్యక్తం చేశారు. వంట సామాగ్రిని పరిశీలించి అవసరమైన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శారద,అలియబాద్ మున్సిపల్ కమిషనర్ కె.చంద్ర శేఖర్, సిబ్బంది శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్, చిన్నారులు పాల్గొన్నారు.



# రాంపల్లి మహంకాళి ఆలయంలో శరన్నవరాత్రుల వైభవం

## నేడు శ్రీ అన్నపూర్ణ దేవి అలంకారంలో అమ్మవారి దర్శనం



**కీసర,మేజర్ న్యూస్ (సెప్టెంబర్,23):**

రాంపల్లి గ్రామంలోని శ్రీ మహంకాళి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఆలయ చైర్మన్ ఎలసాని భూమయ్య యాదవ్ అధ్యక్షతన మహా వైభవంగా కొనసాగుతున్నాయి.

శరన్నవరాత్రుల రెండవ రోజు మంగళవారం అమ్మవారు శ్రీ గాయత్రి దేవి అలంకార రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అభిషేకాలు, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించగా, సాయంత్రం కుంకుమార్చన, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణలతో భక్తి శ్రద్ధల నడుమ కార్యక్రమాలు ముగిశాయి. ఈ పూజలను ఆలయ ప్రధాన అర్చకులు గొంగులూరి రాంమూర్తి శర్మ, అర్చకులు గణపురం రాంప్రసాద్ శర్మ, శ్యామ్ శర్మలతో కలిసి నిర్వహించారు. మధ్యాహ్నం సమయంలో సుమారు మూడు వేల మంది భక్తులకు అన్నదానం జరిగింది. ఈ అన్నదానాన్ని కల్యాణం విజయ శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు సమర్పించారు. వారికి ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి, అర్చకులతో కలిసి అమ్మవారి పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం కుటుంబానికి ఆలయ కమిటీ ఘన సన్మానం చేసి, కృతజ్ఞతలు తెలిపింది.

**నేడు.. శ్రీ అన్న పూర్ణదేవి అలంకరణలో అమ్మవారు:**

ఇక నేడు అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చి కటాక్షానుగ్రహం చేయనున్నారు.



## గాయత్రి దేవి అలంకరణలో అమ్మవారి దర్శనం



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23) :**

పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ గాయత్రి దేవి ఆలయంలో మంగళవారం అమ్మవారు గాయత్రి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో నవ చండీ యాగం ప్రత్యేక పూజలు నిర్వహించారని మున్సిపాలిటీ మాజీ చైర్మన్, ఆలయ ట్రస్టు సభ్యుడు బోయపల్లి కొండల్ రెడ్డి తెలిపారు. ఉత్సవాల భాగంగా మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాదం అందించారు. స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో సిద్ధిరాములు గుప్తా, నర్సింహారావు, కార్తీక్ పంతులు, కౌశిక్ పంతులు తదితరులు పాల్గొన్నారు.

### గిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుల

## సమస్యల పరిష్కారానికి కృషి

- **ఎమ్మెల్యే రామోహన్ రెడ్డి**



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న అకాడమీకు ఉపాధ్యాయులు

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23):** గిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆశ్రమ పాఠశాలలో విద్యాబోధన చేస్తున్న అకాడమీకు ఉపాధ్యాయులు ఆశ్రమ పాఠశాలలో విద్యాబోధన చేస్తున్న 339 మంది అకాడమీకు ఉపాధ్యాయుల వేతనాలను ఉపాధ్యాయులతో సమానంగా వేతనాలు పెంచాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు వెంటనే సిఎం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, గిరిజన ఆశ్రమ పాఠశాల తెలంగాణ స్టేట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, వికారాబాద్ జిల్లా ఉపాధ్యాయ బృందం కృష్ణయ్య, పురుషోత్తం, సతీష్, పెంటయ్య, గోపాల్, నర్సింలు, రాజు, హనుమంతు తదితరులు ఉన్నారు.

### రాష్ట్ర ప్రభుత్వచీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి

## జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన నేతలు

- **మహేంద్రుడికి శుభాకాంక్షలు వెల్లువ**
- **మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్**



**వికారాబాద్ డెస్క్, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 23):** హైదరాబాద్ నగరంలోని తెలంగాణ చీఫ్ విప్,మాజీ మంత్రి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు పట్నం నివాసంలో అట్టహాసంగా జన్మదిన వేడుకల్లో పాల్గొన్న యాలల మండలం మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్, ఆధ్వర్యంలో భారీగా నాయకులు తరలివెళ్లి మహేందర్‌రెడ్డికి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజే ఘనంగా సన్మానించారు. సీనియర్ జర్నలిస్ట్ రాంచందర్, నేతలు గౌరీ రాములు,సుభాన్ రెడ్డి,పాండు గౌడ్, లక్ష్మినారాయణ, అశోక్, ఆశప్ప,ప్రసాద్, యాదగిరి, శ్రీధర్, నర్సిములు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజాప్రభుత్వంలో అర్హులందరికి సంక్షేమ ఫలాలు





నందిగామ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 23): ఇందిరమ్మ రాజ్యస్థాపనే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని షాద్‌నగర్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగసంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హాయంలోనే అర్హులందరికి సంక్షేమ ఫలాలు దక్కుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. నందిగామ మండలం అంతిరెడ్డిగూడ, నర్సప్పగూడ గ్రామాలలో టిజిఐసి, హెచ్‌ఎండిఏ నిధులు 2 కోట్ల రూపాయలతో చేపట్టే సిమెంట్ రోడ్లు, అండర్ డ్రైనేజ్ నిర్మాణ పనులను మంగళవారం ఎమ్మెల్యే వీర్లపల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా అంతిరెడ్డిగూడ గ్రామపంచాయతీ పృథ్వి కాలనీలో సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేశారు. అదేవిధంగా నర్సప్పగూడలో సిమెంట్ రోడ్డు, అంగన్‌వాడీ భవన నిర్మాణం, నర్సప్పగూడ నుండి చేగూరు వెళ్లే దారిలో బ్రిడ్జి నిర్మాణం కోసం ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను పరజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఎం.శివశంకర్ గౌడ్, నందిగామ, కొత్తూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు జంగా నర్సింహులు,గొంగల్ల హరినాథ్‌రెడ్డి,మాజీ సర్పంచ్ కావలి కృష్ణ, మాజీ ఎంపిటిసి లు కొమ్ము కృష్ణ, దేపల్లె కుమార్, చంద్రపాల్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్‌లు నర్సింహులు, మల్లేష్, నాయకులు తిరుపతిరెడ్డి, ముబారక్, జె సుదర్శన్ గౌడ్, జిల్లెల్ల బాల్ రెడ్డి ,తులసి రామ్, పాత్లావత్ శ్రీను, నీరటి రవీందర్, గుండాల వేణుగోపాల్, చించేటి కృష్ణ గౌడ్, తుమ్మల నర్సింహులు యాదవ్, సుక్య నాయక్, జి రాజు, నర్సింహులు, ఎంగిరాల యాదగిరి, విగ్నేష్ రెడ్డి, బి కృష్ణ యాదవ్, చిందం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కపల్లిలో వైభవంగా దేవీ శరన్నవరాత్రోత్సవాలు

▶▶ ఉత్సవాల రెండో రోజు గాయత్రిదేవిగా భక్తులకు దర్శనమిచ్చిన దుర్గామాత

▶▶ అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించిన గ్రామస్థులు, మాలధారణ భక్తులు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 23): మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలో దేవీశరన్నవరాత్రోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఈనెల 22న ప్రారంభమై వైభవంగా కొనసాగుతున్నాయి.దుర్గామాత మాలధారణ భక్తులు, ఉత్సవకమిటి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపంలో రెండో రోజు మంగళవారం గాయత్రిదేవి అలంకారంతో దుర్గామాత భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి బిజెపి నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు దండు శ్రీనివాస్‌గౌడ్, కాశీవిశ్వేశ్వర వీరాంజనేయస్వామి ఆలయకమిటి సభ్యులు కల్లు తిరుపతిరెడ్డి, ఆకుతోట జగన్‌మోహన్‌గుప్త, యాచారపు రాములుగౌడ్, దీక్షాధారణ భక్తులు కాటంరాజుగౌడ్, మురుపోజు లక్ష్మణాచారి, యాచారపు బిక్కుగౌడ్, మురుపోజు ఐశ్వర్‌చారి, యాచారపు సందీప్‌గౌడ్, మొకురాల మాయాచారి, దండు కార్తీక్‌గౌడ్, యాచారపు సిద్ధుగౌడ్, యాచారపు మణికంఠగౌడ్, మొకురాల శివచారి తదితరులు దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రీ దేవి అలంకరణలో అమ్మవారు దర్శనం

శ్రీ రాజా రాజేశ్వరి దేవి శరన్నవరాత్రోత్సవములు



మహేశ్వరం, మేజర్ న్యూస్(సెప్టెంబరు 23): శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో మంగళ వారం రెండవ రోజు శ్రీ గాయత్రీ దేవి అలంకరణలో అమ్మ వారు దర్శనం ఇచ్చారు ఉదయం 5 : 30 గంటలకి సుప్రభాత సేవ , ఫల రసా భిషేకం . సహస్రనామార్చన హోమం మంత్రం పుష్పం తీర్థ ప్రసాద వితరణ ,హోమపూజలు నిర్వమించారు. అన్న దాతలు దాసరి మహేష్ సనాఫ్ దాసరి వెంకటయ్య ధర్మపత్ని ప్రేమలత , ధన్నారం గోవింద్ రెడ్డి ధర్మపత్ని శివలీల. ఈ కార్యక్రమం లో ఆలయ చెర్మన్ అల్లే కుమార్,ధర్మకర్తలు మోదీని రాకేష్ , జి నరేష్ , ఒగ్గు శంకర్ ,పొతర్ల తిరుపతయ్య ,ఏపూరి సాయిలు ,కనగట్ల శ్రీశైలం , పేయాల సువర్ణ , అర్చకులు వీరేశం రాజు ఆలయ ఈఓ మురళి కృష్ణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## చౌదర్పల్లిలో లింగాకర్షక బుట్టల పంపిణీ



యాచారం,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23 ): మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం, హైదరాబాద్ ఆధ్వర్యంలో సహాయక మొక్కల సంరక్షణ అధికారి బసవన్నప్ప పర్యవేక్షణలో రైతు పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బసవన్నప్ప మాట్లాడుతూ... టమాటా దిగుబడుల పై అవగాహన పెంచు కోవాలని, సాగు ఏ విధంగా సాగించాలో అవగాహన కలిపించారు, ట్రై కోడర్మా విరిడి, సుడోమోనస్, వయోఫెస్ట్ సైడ్, ట్రైకో కార్డ్స్ ఉపయోగాలు వివరించారు. అనంతరం మొక్కల సంరక్షణ అధికారి వెంకటరెడ్డి, ఎన్ పి ఎస్ఎస్ అనే మొబైల్ యాప్ గురించి వివరించారు. దీని ఉపయోగంతో పురుగు, తెగుళ్లను ఎలా గుర్తించాలో రైతులకు చూపించారు. ఈ కార్యక్రమంలో మొక్కల సంరక్షణ సహాయక అధికారి ఉదయ్ శంకర్ పాల్గొని, పురుగు ఉనికి గుర్తించి, పురుగు ఉధృతి నివారణ కోసం లింగాకర్షక బుట్టల వాడకాన్ని రైతులకు తెలిపారు. అనంతరం రైతులకు లింగాకర్షక బుట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి రాధా, గ్రామ రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : వైద్యాధికారిణి సంధ్యారాణి



కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 23): ప్రభుత్వం అనుభవజ్ఞులైన వైద్య నిపుణులతో నిర్వహిస్తున్న వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారిణి సంధ్యారాణి సూచించారు. మంగళవారం మండలంలోని రాచులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో "స్వస్థనారి స్వసక్తి పరివార అభియాన్" కార్యక్రమంలో భాగంగా మెగా వైద్య శిభిరం నిర్వహించారు. వైద్య శిభిరంలో ఆరోగ్య మహిళ, బలమైన కుటుంబ నిర్మాణం గురించి సూపర్ స్పెషాలిటీ వైద్యులచే పలు గ్రామాలను మహిళలు, చిన్నారులు 162 మంది ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నట్లు వైద్యులు తెలిపారు.ఇట్టి శిభిరంలో ప్రసూతి వైద్యనిపుణులు,జనరల్ మెడిసిన్ స్పెషలిస్ట్, జనరల్ సర్జన్, చెవి ముక్కు గొంతు, నిపుణులు, చర్మవాధి నిపుణులు మానసిక వైద్య నిపుణులుతో వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఆరోగ్య పరీక్షలతో పాటు, రక్తపరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు అందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సౌజన్య,సీహెచ్‌ఓ మున్వార్,హెచ్‌ఈవో సత్యనారాయణ, సూపర్‌వైజర్లు వెంకటేశ్వర్లు, యాదమ్మ, పీహెచ్‌సీ సిబ్బంది,ఏఎన్‌ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## ఎస్పీఆర్ సినీ క్రియేటివ్ సినిమా విజయవంతం కావాలి

ఎస్వీ ఇన్‌ఫ్రా డెవలపర్స్ చైర్మన్ ఎరుకల శ్రీనివాస్ గౌడ్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 23): ఎస్‌పీఆర్ సీనీ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై ప్రభు సూర్య దర్శకత్వంలో మేడిగ శ్రీనివాస్ నిర్మిస్తున్న మొదటి సినిమా విజయవంతం కావాలని ఎస్వీ ఇన్‌ఫ్రా డెవలపర్స్ చైర్మన్ ఎరుకల శ్రీనివాస్ గౌడ్ కోరారు. మంగళవారం ఆయన పత్రిక ప్రకటనలో తెలుపుతూ... ఈచిత్రంలో డిపీవో కెవి గోలంధర్, రచయిత రవితేజ కమ్మం పాటి, మ్యూజిక్ మహవీర్, విజయ్ హీరోగా, సీతల్ భట్ హీరోయిన్‌గా రవివర్మ, జ్యోతి, చిత్రం శ్రీను ముఖ్య పాత్రలో పోషిస్తున్నట్లు తెలిపారు. తెలుగు భాషా పితామహుడు గిడుగు రామూర్తి నాయుడు మునిమనవరాలు క్రాంతి కృష్ణ ప్రముఖ పాత్రలో నటిస్తున్నారని, నిర్మాత మూవీ టైటిల్ పోస్టర్‌ను ప్రముఖ నటుడి చేతుల మీదుగావిడుదల చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## తాసీల్దార్ రాజేందర్‌రెడ్డికి బీఆర్ఎస్ నాయకుల సన్మానం



కేశంపేట, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 23): కేశంపేట తాసీల్దార్‌గా ఇటీవల భాధ్యతలు స్వీకరించిన రాజేందర్‌రెడ్డిని మంగళవారం బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. మండలంలోని గ్రామాల్లో నెలకొన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని వారు తాసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మెన్ అంజిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు నవీన్‌కుమార్, శ్రీశైలంగౌడ్, కృష్ణయ్య, అంజనేయులు, మాజీ ఎంపిటిసిలు మల్లేష్‌యాదవ్, నాయకులు శ్రీనివాస్, బీరప్ప, నరేష్, రాజేందర్‌లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల అధ్వర్యంలో

తాసీల్దార్ రాజేందర్‌రెడ్డిని యూత్ కాంగ్రెస్ నాయకులు తాసీల్దార్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆమేర్, జంగయ్య, అజహార్, రమేష్, రాఘువేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ధూమ్ ధామ్‌గా పట్నం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు...

● పెద్ద ఎత్తున హాజరైన పలువురు ప్రముఖులు, పార్టీ శ్రేణులు
● కిక్కిరిసిన పట్నం నివాసం



మహేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న మైపాల్ రెడ్డి...

**తాండూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం నాడు ధూమ్ ధామ్‌గా నిర్వహించారు. హైదరాబాద్ నగరంలోని బంజాహిల్స్‌లో గల పట్నం నివాసంలో జరిగిన బర్త్ డే వేడుకల్లో పలువురు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పట్నం మహేందర్ రెడ్డి బర్త్ డే సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వసలహా దారుడు జీతేందర్ రెడ్డి, శుభాకాంక్షల సందేశాన్ని పంపారు. పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొని విశేష్ చెప్పారు తాండూరు ప్రాంతానికి చెందిన నేతలు సిద్రాల శ్రీనివాస్, బస్వారాజ్, నారాయణ రెడ్డి, పురుషోత్తం రావు, అబ్దుల్ రాహుఫ్, ప్రకాశం, రవి గౌడ్, సురేందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మహేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న కొండల్ రెడ్డి...

**పిఎంఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొండల్ రెడ్డి....**

శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డికి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పార్టీ సీనియర్ నాయకు లు పీలారం మహిపాల్ రెడ్డి కూడా పట్నం మహేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.





# రేడియల్ రోడ్డు అలైన్మెంట్‌ను మార్చండి...

● ప్రభుత్వ భూముల్లో రోడ్డు వెయ్యాలి..
● సాగు భూముల్లో రోడ్డు వేసి రైతుల పొట్ట కొట్టరాదు ● మాజీ ఎంపీపీ మల్లేశం ● ఎమ్మార్వో, జెసిలకు వినతి పత్రాలు అందజేత




**పూడూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23):** సాగు భూముల్లో రోడ్డు వేసి రైతుల పొట్ట కొట్టొద్దని మాజీ ఎంపీపీ మల్లేశం పేర్కొన్నారు.అభివృద్ధి పేరుతో రైతుల భూముల్లో రేడియల్ రోడ్డు వేస్తున్నారని మండిపడ్డారు. రేడియల్ సర్వేను ఆపి, అలైన్మెంట్ను మార్చాలని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో రైతులు రేడియల్ రోడ్డు వద్దని పుడుగుర్తి, కంకల్, మంచనపల్లి తదితర గ్రామాల రైతులు ఆందోళన చేశారు.అనంతరం తాసిల్దార్ విజయకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం చేరుకుని అక్కడ ఆందోళన నిర్వహించి, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మల్లేశం మాట్లాడుతూ.. శంషాబాద్ నుండి పూడూర్ (పరిగి) వరకు వేసే రేడియల్ రోడ్డు అలైన్మెంట్ను మార్చాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు వ్యవసాయమే ఆధారంగా జీవిస్తున్న రైతుల భూముల్లో అభివృద్ధి పేరుతో రోడ్లు వేయడం ఏంటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వ్యవసాయేతర బీడు భూములు,అసైన్డ్ భూముల గుండా రోడ్డు వెయ్యాలని ప్రభుత్వాన్ని కోరారు. వ్యవసాయంపై ఆధారపడి జీవించే రైతుల పొట్ట కొట్టరాదని అన్నారు. సుమారుగా 200 ఎకరాల సాగు భూమి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ప్రజా ప్రతినిధులు రైతులను ఇబ్బంది పెట్టకుండా ఆదుకోవాలని కోరారు. అనంతరం తాసిల్దార్ విజయ్ కుమార్ మాట్లాడుతూ..రేడియల్ రోడ్డుపై వస్తున్న అభ్యంతరాలను ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 23): కొడంగల్ మండలంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. భక్తులు అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. దుర్గమాత వివిధ అలంకరణల్లో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం కొడంగల్ మండలంలోని హస్నాబాద్ గ్రామంలో దుర్గమాతకు భక్తులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పకీరప్ప, నర్సన్‌గౌడ్, మహేశ్‌గౌడ్, ఆనంద్, బస్వరాజ్, రాములు, అంజిలయ్య, చంటిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మెగా వైద్యశిబిరం సద్వినియోగం చేసుకోవాలి

● కుల్కచర్ల మండల వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23):** కుల్కచర్ల మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ్ నారీ స్వశక్త్ పరివార్ కార్యక్రమంలో భాగంగా వివిధ విభాగాల వైద్య నిపుణులు ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని కుల్కచర్ల మండల వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ శిబిరానికి జనరల్ మెడిసిన్,గైనకాలజీ అండ్ ప్రసూతి స్పెషలిస్ట్, సాధారణ శస్త్రచికిత్స, బోన్స్, చిన్న పిల్లల వైద్యులు, కళ్ళు శస్త్రచికిత్స,చర్మం,చెవి, ముక్కుగొంతు తదితర వ్యాధులకు చికిత్స అందించడం కోసం అన్ని విభాగాలకు సంబంధించిన వైద్యుల బృందం రావడం జరుగుతుందని కావున మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు.

# గౌడ్ కుటుంబాల అభ్యున్నతికి నూతన కార్యవర్గం కృషి చేయాలి



నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న సంఘ నాయకులు

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23) :** గౌడ్ కుటుంబాల అభ్యున్నతికి నూతన కార్యవర్గం కృషి చేయాలనీ పలువురు గౌడ సంఘం నాయకులు అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రంలో విజయ చంద్ర ఫంక్షన్ హాలో గౌడ కులస్తులు ఏర్పాటు చేసిన సమావేశంలో చౌడపూర్ మండల కేంద్రంలో గౌడ సంఘం అధ్యక్షులుగా వెంకటేష్ గౌడ్ ఏకగ్రీవం ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులు. బాలరాజ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి యాదయ్య గౌడ్,ఉపాధ్యక్షులు వెంకట్ రాములు గౌడ్, సత్తయ్య, గౌడ్, కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, రాములు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నర్సింలు గౌడ్, మాజీ గౌడ సంఘం అధ్యక్షులు వెంకటయ్య గౌడ్ కులకచర్ల కార్యదర్శులు మాజీ ఎంపీపీ అంజయ్య గౌడ్, గౌరవ పెద్దలు వెంకటయ్య గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ చైర్మన్ కొండయ్య, మాజీ వైస్ ఎంపీపీ రాజశేఖర్, మరియు కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమంలో పరిగి మరియు కుల్కచర్ల, ఐక్యవేదిక ఆధ్వర్యంలో చౌడాపూర్ మండల గౌడ సంఘం కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# దసరా పండుగకు ఊరెళ్తున్నారా..? అయితే జాగ్రత్త

● దోమ ఎస్ఐ వసంత్ జాదవ్




దోమ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23): దసరాపండుగ సెలవులలో ఊరికి వెళ్లే ప్రజలు పోలీస్ శాఖ సూచించిన జాగ్రత్తలను పాటించాలని ఎస్సై వసంత్ జాదవ్ తెలిపారు. దసరా సెలవులు పురస్కరించుకొని గ్రామస్తులు చాలావరకు వేరే ఊరికి వెళుతుంటారని ఆ సమయంలో తమ ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే ప్రజలు జాగ్రత్తలు తప్పనిసరిగాపాటించాలని సూచించారు. నగలు డబ్బులు ఇంట్లో పెట్టకుండా బ్యాంకుల్లో భద్రపరచుకోవాలని అన్నారు.గ్రామాల్లో అనుమానస్పద వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని కోరారు. పండగ సందర్భంగా గొర్రెలు మేకలు, దొంగతనాలు ఎక్కువ జరిగే అవకాశాలు ఉన్నాయని పెంపకం దారులు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. దసరా సెలవుల్లో మీ పిల్లలు చెరువులు, కుంటలు, వాగుల దగ్గరకు తల్లిదండ్రులు వెళ్లకుండా చూసుకోవాలని తెలియజేశారు.

# ప్రజా పాలన చేయవల్సిన ప్రజా ప్రతినిధులే ప్రజల్ని కూని చేస్తున్నారు

## ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( సెప్టెంబర్ 23) : ప్రజాపాలన చేయవల్సిన ప్రజాప్రతినిధులే ప్రజల్ని కూని చేసే పాలన చేస్తున్నారని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంజాపూర్ కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు బొక్క మురళీధర్ రెడ్డిని కిషన్ రెడ్డి పరామర్శించారు. సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెట్టారన్నా నెపంతోనే మురళీధర్ రెడ్డి పై స్థానిక ఎమ్మెల్యే రంగారెడ్డి అక్రమంగా కేసులు పెట్టించారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన ప్రజాప్రతినిధులే ప్రశ్నించే గొంతుకలను నొక్కేస్తున్నారని, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉండి ప్రశ్నించే కార్యకర్తలపై ఏకంగా దేశ ద్రోహం కేసులు పెట్టి జైలుకు పంపే కుట్రలు చేశారని ఆరోపించారు. ఇలాంటి చర్యలు మానుకోకపోతే ప్రజలు బయటికి వచ్చి తిరగబడటం ఖాయమని హెచ్చరించారు. నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే అనేకమంది బీఆర్ఎస్ కార్యకర్తలపై కేసులు పెట్టారని అన్నారు. స్వయంగా స్థానిక ఎమ్మెల్యే పోలీసులకు ఫోన్లు చేసి, బెదిరించి కేసులు పెట్టిస్తున్నారని కిషన్‌రెడ్డి ఆరోపించారు. అధికారులు, పోలీసులు తమ వృత్తికి లోబడి పనిచేయాలని, ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లకు తలొగ్గొద్దని కిషన్‌రెడ్డి హితవు పలికారు. ఇబ్రహీంపట్నంలో ఎమ్మెల్యే రంగారెడ్డి చేస్తున్న ఆరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని, ఆయనపై తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని కిషన్ రెడ్డి హెచ్చరించారు. నియోజకవర్గానికి ఎమ్మెల్యే ఏమైనా మంచి చేస్తారేమోనని ఆశించి, రెండేళ్లు వేచి చూశామని అన్నారు. కానీ ఈ రెండేళ్ల కాలంలో కాంగ్రెస్ అరాచకాలు పెచ్చుమీరిపోయాయని, ఇకపై తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఇప్పటి నుంచి ప్రతి అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామని ఆయన అన్నారు. ఎమ్మెల్యే తమ సొంతవారికే కాంట్రాక్టులు ఇప్పిస్తున్నారని కిషన్ రెడ్డి ఆరోపించారు. మలక్ పేట ప్రాంతానికి చెందిన ఓ కాంట్రాక్టర్‌కు ఏకంగా రూ.63కోట్ల టెండర్‌ను ఎమ్మెల్యే ఇప్పించారని, ఇందులో 20శాతం పర్సంటేజీ తనకు ఇవ్వాలని మాట్లాడుకున్నారన్నారు. మునగనూరులో రూ.150కోట్లు విలువచేసే భూమిని, యాచారం మండలం గున్‌గల్‌లోని సర్వే నెంబర్ 341లో పేదల భూములను కొల్లగొట్టే ప్రయత్నం ఎమ్మెల్యే చేస్తున్నారని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఇబ్రహీంపట్నం ప్రాంతం చైతన్యానికి, ప్రజా పోరాటాలకు నిలయమని, కమ్యూనిస్టులకు అడ్డాగా ఉందని అన్నారు. ఇలాంటి ప్రాంతంలో మలక్ పేట రాజకీయాలు చేస్తానంటే కుదరదని కిషన్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణా రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కందాడ లక్ష్మారెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, సామ సంజీవరెడ్డి, గుర్రం చంద్రశేఖర్ రెడ్డి, రొక్కం చంద్రశేఖర్ రెడ్డి, బొక్క గౌతమ్ రెడ్డి, కాకుమాను చిన్నయ్య, చెవుల దశరథ, రమావత్ కల్యాణ్ నాయక్, తాళ్లపల్లి మోహన్ గుప్తా, సాధు శ్రీనివాస్, ఏనుగు ఆనంద్ రెడ్డి, సంరెడ్డి సత్తిరెడ్డి, గుండ్ల రాజిరెడ్డి, గౌని రాజుగౌడ్, కొండ్రు శ్రీనివాస్, తుమ్మలపల్లి వెంకట్ రెడ్డి, రాయబండి శ్రీకాంత్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పట్నం మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 23)॰ ప్రభుత్వ ఛీఫ్‌విప్ డా. పట్నం మహేందర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయన నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....పేద బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పాటుపడే మాజీ మంత్రి మహేందర్‌రెడ్డి మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని, ప్రజల దీవెనలతో పదికాలాలపాటు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని భగవంతుని వేడుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల, ముడిమ్యాల సొసైటీ చైర్మన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ కాలె శ్రీకాంత్, మాజీ సర్పంచులు మధుసూదన్‌గుప్తా, పడాల ప్రభాకర్, భీమయ్య, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, నియోజకవర్గం మాజీ యూత్ అధ్యక్షులు వనం లక్ష్మికాంత్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు రామేశ్వర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ మాసన్నగారి మాణిక్యరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, నాయకులు రఘువీర్‌రెడ్డి(చింటు), రవీందర్, అభిమానులు తదితరులు ఉన్నారు.



# నందిగామలో వైభవంగా దేవీశరన్నవరాత్రోత్సవాలు

## అమ్మవారిని దర్శించుకును ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ప్రజాప్రతినిధులు, భక్తులు



నందిగామ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 23): నందిగామ మండల కేంద్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. స్థానిక శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉత్సవమండపంలో అమ్మవారు తొలిరోజు సోమవారం బాలత్రిపుర సుందరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని మండపంలో పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా భక్తులు కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పూజ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు కొమ్ము కృష్ణ, రామన్న, జిల్లెల్ల జనార్దన్ రెడ్డి, చంద్రపాల్ రెడ్డి, దామోదర్‌రెడ్డి, నాయకులు ఎదిరె శ్రీకాంత్ గౌడ్, బి. కృష్ణ, పి.రాములు, కుందారపు వెంకట్‌రెడ్డి, బి.జంగయ్య గౌడ్, శేఖరప్ప, శివాజీ యూత్ సభ్యులు చంద్రశేఖర్‌రెడ్డి, బంటు, ప్రవీణ్ రెడ్డి, రవికుమార్ గౌడ్, సంతోష్ గుప్తా, శ్రీహరి గౌడ్, వెంకటేష్ గౌడ్, అగ్గి సూరి, వెంకటేష్ యాదవ్, శివ కుమార్ గౌడ్, చంద్రశేఖర్, యాదయ్య, పి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 28న అహింసా శాకాహార ర్యాలీ

## -మహాకరుణ అహింసా శాకాహార ర్యాలీని విజయవంతం చేయాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 23)॰ పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీస్ మూవ్‌మెంట్ చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో ఈనెల 28న మహాకరుణ అహింసా శాకాహార ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీస్ మూవ్‌మెంట్ జిల్లా అధ్యక్షులు నడిమొళ్ల శంకర్ అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.... మూగజీవాలను ప్రతి ఒక్కరు సంరక్షించుకోవాలని సూచించారు. చేవెళ్లలోని కేజీఆర్ గార్డెన్ నుంచి ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ర్యాలీ ఉంటుందని, మధ్యాహ్నం 12:30 గంటల నుంచి 1గంటల సామూహిక ధ్యానం 1గంటల నుంచి 1:30గంటల వరకు అతిథుల సందేశాలు తదనంతరం ధ్యాన ప్రసాదం ఉంటుందన్నారు. ఈకార్యక్రమానికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ముఖ్యఅతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. అహింసా శాకాహార ర్యాలీలో హాజరై లోకకళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్నాలని సూచించారు. ఈసమావేశంలో నాయకులు ప్రభాకర్, తాజోద్దిన్ తదితరులు ఉన్నారు.

# పేదల భూములను లాక్కోవడం దారుణం

## -బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 23)॰ పేదల భూములను ప్రభుత్వం లాక్కోవడం దారుణమని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్ మండిపడ్డారు. మంగళవారం మండల పరిధిలోని హస్తేపూర్ గ్రామంలో రైతులతో మాట్లాడారు. హస్తేపూర్ గ్రామంలో 400ఎకరాల సాగుభూమిని పెత్తాందారుల కోసం ప్రభుత్వం లాక్కోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు, ప్రాజెక్టు ప్రకటన లేకుండా , ప్రజాభిప్రాయ చేయకుండా భూసేకరణ చట్టం వ్యతిరేకమన్నారు. గ్రామాల్లో 99శాతం వ్యవసాయంపైనే ఆధారపడ్డ కుటుంబాలే ఉన్నాయని, పేదవర్గాల ప్రజలు కాబట్టే ప్రభుత్వం భూమి ఇచ్చిందని, ఇప్పుటు ప్రభుత్వమే వాటిని లాక్కుంటే ఆ పేద ప్రజలు ఎలా బ్రతుకుతారని ఆవేధన వ్యక్తం చేశారు. బలహీన వర్గాలకు ఇచ్చే ప్రభుత్వ భూములను లాక్కోవడమంటే ఎస్సీ, బీసీలకు వ్యతిరేకంగా పోవడమన్నారు. భూములకు భూములే ఇవ్వాలి తప్పా వేరే రకంగా మభ్యపెడుతామంటే మరో లగచర్ల తరహా ఉద్యమం చూడకతప్పదన్నారు. దేనికోసం భూములు తీసుకుంటున్నారో చెప్పకుండా భూములు లాక్కునే ప్రయత్నం చేయడం బాధాకరమన్నారు. ఎమ్మెల్యే చొరవ తీసుకుని భూసేకరణను విరమింపజేయాలని కోరారు.

# గాయత్రిదేవిగా కొలువుదీరిన అమ్మవారు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 23)॰ దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 2వ రోజు చేవెళ్ల రచ్చబండ దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో పూజలు, కుంకుమార్చన కార్యక్రమాలు జరుగుతున్నాయి. మంగళవారం అమ్మవారు గాయత్రిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. సోమవారం రాత్రి చేవెళ్ల ఆదర్శ పాఠశాల ఆధ్వర్యంలో సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.

# అధికార పార్టీలో ఆశావాహులు...

- కాంగ్రెస్‌లో జడ్పీటీసీ పోటీకి బీసీ నాయకులు సిద్ధం
- పెద్దేముల్ జడ్పీటీసీ పోటీకి తీవ్ర పోటీ
- కుర్చీ దక్కిందుకునేందుకు ఇప్పటి నుండే ప్రయత్నాలు
- అధికార పార్టీలో ఇప్పటి నుండే నాయకుల మిలాకత్‌లు


మురళీగౌడ్ మాజీ గ్రంథాలయ చైర్మన్ (గాజీపూర్)


లోంక నర్సిములు మాజీ సర్పంచ్ ( హన్మాపూర్)


ఉప్పరి మల్లెశం తట్టెపల్లి
పీఏసీఎస్ డైరక్టర్ (నర్సాపూర్)


కోహీర్ రవి శంకర్ పెద్దేముల్
ఎఫ్ఎస్‌సీఎస్ డైరక్టర్ (పెద్దేముల్)

**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 23 ):** ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు కసరత్తు చేస్తుంది. ముఖ్యంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చేందుకు ప్రభుత్వం మొగ్గు చూపుతోంది. దీంతో పెద్దేముల్ జడ్పీటీసీ కోసం అధికార కాంగ్రెస్ పార్టీలో ఆశావాహుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుంది. ముఖ్యంగా పెద్దేముల్ జడ్పీటీసీ స్థానం బీసీలకు రిజర్వేషన్ అనుకూలంగా వస్తే పోటి చేసేందుకు నాయకులు సిద్ధం మయ్యారు. గ్రామాలల్లో నాయకులను, కార్యకర్తలను కలవడం మొదలు పెట్టారు. పెద్దేముల్ మండలానికి బీసీ రిజర్వేషన్ వస్తే వికారాబాద్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ మురళీగౌడ్ (గాజీపూర్), తాండూరు కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ లోంక నర్సిములు (హన్మాపూర్), తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరక్టర్ ఉప్పరి మల్లెశం (నర్సపూర్), పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం డైరక్టర్ , గొర్రెల కాపరుల సంఘం జిల్లా మాజీ డైరక్టర్ కోహీర్ రవిశంకర్ (పెద్దేముల్)తో పాటు మరి కొంత మంది నాయకులు జడ్పీటీసీ పోటీకి సిద్ధం అవుతున్నారు.

ఇప్పటికే మండల ముఖ్య నాయకులు స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి దృష్టికి కూడ తీసుకెళ్లినట్లు సమాచారం. దీంతో మండలంలో రాజకీ యాలు రోజు రోజుకు హట్ హట్‌గా మారుతున్నాయి. అధికార పార్టీ నాయకులు ఇప్పటి నుండే గ్రామాల్లో సేవా కార్యక్రమాలు చేయడం ,గ్రామాల్లో ముఖ్య నాయకులను కలువడం , అభివృద్ధి కార్యక్రమాలల్లో చురుకుగా పాల్గోనడం మొదలు పెట్టారు. ఏది ఏ మైన గట్టి పోటి ఇచ్చేందుకు సిద్ధం అవుతున్నారు. కాగా రిజర్వేషన్‌లను బట్టి పోటీ చేసే యోచనలో ఉన్నట్లు పలువురు నాయకులు చెబుతున్నారు. రిజర్వేషన్ ఏది వచ్చిన అధికార పార్టీ వారే జడ్పీటీసీ సీటును దక్కించుకోవడం ఖాయమని అంటున్నారు.ప్రస్తుతం జడ్పీటీసీ బరిలో ఉండే నాయకులు గతంలో గ్రంధాలయ మాజీ చైర్మన్ మురళీగౌడ్ , మాజీ జడ్పీటీసీ భర ఉప్పరి మల్లెశం, మాజీ ఎంపీపీ భర్త కోహీర్ రవి శంకర్ , మాజీ సర్పంచ్ , మాజీ ఎంపీటీసీ భర్త లోంక నర్సిములుతో పాటు పలువురు గతంలో మండలంలో పాలన చేశారు. జడ్పీటీసీ ఎన్నికలతో పాటు పంచాయతి ఎన్నికలు ఎప్పుడు వచ్చిన తమ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలపించడం ఖాయమని కాంగ్రెస్ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

జిల్లా పరిషత్ చైర్మన్ పోటికి అవకాశం ఉంటే పెద్దేముల్ మండలం నుండి పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని మాజీ గ్రంథాలయ చైర్మన్ మురళీగౌడ్ అంటున్నారు . అంతేగాకుండా జడ్పీ చైర్మన్ ఓసీ, ఎస్టీలకు రిజర్వేషన్ అవకాశం వచ్చిన పెద్దేముల్ మండలం నుండి పోటీ చేయడానికి పలువురు నాయకులు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. స్థానిక ఎమ్మెల్యేతో పాటు మండల ముఖ్య నాయకులు ఆర్థికంగా బలమైన నాయకులను రంగంలోకి దించేందుకు కాంగ్రెస్ పెద్దలు యోచిస్తున్నట్లు తెలస్తుంది. ఏది ఏ మైన పెద్దేముల్ మండలంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయం అంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, తాడూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా కావడంతో ఏలాగైన జడ్పీ పీఠం దక్కించుకునేందుకు కాంగ్రెస్ ముఖ్య నాయకులు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. గతం నుండి పెద్దేముల్ మండలంను అనేక సార్లు జడ్పీటీసీ స్థానంను కాంగ్రెస్ కైవసం చేసుకున్నట్లు తెలస్తుంది. అంతేగాకుండా పెద్దేముల్ మండలం కాంగ్రెస్‌కు కంచుకోట లాంటిది. మురళీగౌడ్, కోహీర్ రవి శంకర్, లోంక నర్సిములు, ఉప్పరి మల్లెశంలు ఆర్థికంగా బలంగా ఉన్నారు.

కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల హమీలతో పాటు ప్రజలకు మెరుగైన పథకాలు,ఇందిరమ్మ ఇండ్లు కల్పించడంతో పాటు జడ్పీటీసీ, ఎంపీపీ, గ్రామ పంచాయతీలల్లో పోటీ చేసే అభ్యర్థులు ఇప్పటి నుండే గ్రామాలల్లో నాయకులను, ఓటర్లు, మహిళ సంఘాల సభ్యులను కలువడం మొదలు పెడుతున్నారు. చిన్న, పెద్ద వివాహ వేడుకలతో పాటు ఇతర కార్యక్రమాలకు చురకుగా పాల్గోంటున్నారు. తాండూరు నియోజక వర్గంలోని అన్ని జడ్పీటీసీ స్థానాలను గెలచుకునేందుకు స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి నాయకత్వంలో ముఖ్య నాయకులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలస్తుంది ఈ సారి ఆరు నూ రైన పెద్దేముల్ జడ్పీటీసీ పీఠం దక్కించుకోవాలనే ప్రయత్నంలో ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రయత్నిస్తున్నాడు.

వికారాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ మురళీగౌడ్ స్వ గ్రామం పెద్దేముల్ మండల గాజీపూర్. మంచి పలుకు బడి ఉన్న నాయకుడు. రాజకీయం అంటే ముందుండే నాయకుడు. గతంలో పెద్దేముల్ మండలం నుండి జర్నలిజం కూడ చేశాడు. అంచె అంచెలుగా ఎదిగి జిల్లా గ్రంథాలయ చైర్మన్ దక్కించుకున్నాడు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలోక్రియాశీల నాయకునిగా మంచి పేరున్నా నాయకుడు. మాజీ మండల జెడ్పీటీసీ సభ్యురాలి భర్త అయినటు వంటి ఉప్పరి మల్లేషం కాంగ్రెస్ పార్టీలో మంచి నాయకుడు. గ్రామాల్లో మంచి పట్టు ఉన్న సీనియర్ నాయకుడు.ప్రస్తుతం తట్టెపల్లి పీఏసీఎస్ డైరక్టర్‌గా పని చేస్తున్నాడు.సేవా కార్యక్రమాల్లో పేద వారికి సేవ చేయడంలో ముందుంటాడు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో చురుకైన నాయకుడిగ పనిచేస్తున్నాడు. తాండూరు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు గతంలో మండలంలో ఓ సామాన్య కార్యకర్త . పుట్టిన నాటి నుండి కాంగ్రెస్ పార్టీ జెండా మోశాడు. చిన్న పెద్ద ఎవరు పిలచిన నేను ఉన్నా నంటాడు. నేడు నియోజక వర్గంలో చురుకైన నాయకుడిగా పని చేస్తున్నాడు.

తాండూరు నియోజక వర్గంలోని పెద్దేముల్, బషీరాబాద్, యాలాల, తాండూరు మండలాలల్లో శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిభిరాలు పెట్టి వందల మంది నిరుపేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్‌లు చేయించి నిరుపేదలకు కంటి చూపును ప్రసాదించి ఆదుకొన్నాడు.ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి నాయకత్వంలో చురుకుగా పనిచేస్తున్నాడు. మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలి భర్త అయిన కోహీర్ రవి శంకర్ గతం నుండి కాంగ్రెస్ పార్టీలో కీలక నాయకుడిగ పనిచేస్తున్నారు. మండలంలో మంచి పలుకు బడి ఉంది. ఆర్థికంగా బలంగా ఉన్నా నాయకుడు. చిన్న నాటి నుండి కాంగ్రెస్ పార్టీ కోసం పోరాడాడు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయికి ఎదిగాడు. ఎంతోమంది నిరుపేద లకు సేవ చేశాడు. అంతేకాకుండా జెడ్పీటీసీ రిజర్వేష్లను బట్టి ఎన్నికల బరిలో మరి కొంతమంది నాయకులు బరిలో ఉండనున్నారు. ఏది ఏమైనా దాదాపు 10 సంవత్సరాల తరువాత అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ఎన్నిక ల్లో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని వ్యూహంతోముందుకు సాగుతున్నదని చెప్పవచ్చు.

### పెద్దేముల్ మండలం

| | | |
|---|---|---|
| మొత్తం ఓటర్లు | - | 40, 828 |
| పురుషులు | - | 19, 804 |
| స్త్రీలు | - | 21,024 |
| గ్రామ పంచాయతీలు | - | 37 |
| పంచాయతి వార్డులు | - | 308 |

## పట్నం మహేందర్ రెడ్డికి శుభాకాంక్షల సందడి

### శాలువాలు కప్పి, పూలబొకేతో సత్కరించిన కాంగ్రెస్ నేతలు



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 22):** రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ డా. పట్నం మహేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధికార ప్రతినిధి గరిసెల సురేందర్ ముదిరాజ్, మేడ్చల్ జిల్లా రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ మెంబర్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి మంగళవారం బంజారాహిల్స్‌లోని పట్నం మహేందర్ రెడ్డి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా వారు పట్నం మహేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన తరువాత శాలువాలు కప్పి సత్కరించి, పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డిని కూడా కలుసుకుని మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## మెడిసిటీ హాస్పిటల్ ఉచిత మెగా వైద్య శిబిరం



**కీసర, మేజర్ న్యూస్,(సెప్టెంబర్ 23):** రాజీవ్ గృహకల్ప కాలనీలో ఉచిత వైద్య శిబిరంకు అపూర్వ స్పందన లభించింది. మంగళవారం మెడిసిటీ హాస్పిటల్ ఉచిత మెగా వైద్య శిబిరంకు ముఖ్య అతిధిగా దమ్మాయిగూడ కమిషనర్ వెంకట్ రెడ్డి విచ్చేశారు. వైద్య శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు మరియు కంటి పరీక్షలతో పాటు,చెవి, ముక్కు,గొంతు,వరిబీజము, బీజకుట్టు, గడ్డలు, కనతులు, థైరాయిడ్ గడ్డలు, గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు చూసి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో 165 మందికి షుగర్, బీపీ, టెస్టులు చేయడం జరుపడంతో పాటు ఆపరేషన్ పరీక్షలు అవసరమైన 32 మందిని గుర్తించారు. వీరిని మెడిసిటీ హాస్పిటల్‌కు తరలించి ఉచిత ఆపరేషన్లు పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. వైద్య శిభిర కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వెంకటేష్, డాక్టర్లు సుధీర్, లహరిక, నేహా, రాందాస్, మార్కెటింగ్ ఇంచార్జి కుమారస్వామి, నాగార్జున, సునీల్, కుమార్, దుర్గ, మార్కెట్ కమిటీ మెంబర్ శ్వేత, కాలనీ అధ్యక్షులు పోతారాజు రాములు, కాలనీ జనరల్ సెక్రటరీ రాజు, ఏస్సీ సేల్ అధ్యక్షులు సిరిసిల్ల శ్రీనివాస్ మరియు ప్రజలు పాల్గొనడము జరిగింది.లు పాల్గొన్నారు.

## శివాలయ పరిసరాలలో ఎన్ఎస్ఎస్ స్వచ్ఛభారత్



**కీసర, మేజర్ న్యూస్, (సెప్టెంబర్ 23):** చిర్యాల్ పురాతన శివాలయం పరిసరాల్లో ఎన్ఎస్ఎస్ వివేకానంద ప్రభుత్వ పాఠశాల డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ జరిగింది. జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో భాగంగా చిర్యాల్ గ్రామంలోని దాదాపు 1200 సంవత్సరాల నాటి శివాలయ పరిసరాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా జరిగిన శిబిరంకు దమ్మాయిగూడ మున్సిపల్ కమీషనర్ ఎన్. వెంకట్ రెడ్డి ముఖ్య అతిదిగా హాజరయ్యారు. దేవాలయ పరిసరాలలో పెరిగిన ముళ్ళ చెట్లను, పిచ్చి మొక్కలను తొలగించి దేవాలయ పరిసరాలను శుభ్రం చేసారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని NSS-యూనిట్ 2 కార్యక్రమ అధికారి డాక్టర్ ఎల్. మహేష్, న్యాయవాది, సినీ నటులు సి వి ఎల్ నరసింహారావు, జె కె ఫౌండేషన్ చైర్మన్ బక్కని కుమార్, బిజెపి సీనియర్ బోడ శ్రీనివాస్ రావు, కీసర మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొల కృష్ణ యాదవ్, మండల బిజెపి అధ్యక్షులు కొల బాలరాజ్ యాదవ్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# నాటుసారా తయారీ, విక్రయాలపై ప్రభుత్వం ఉక్కు పాదం

**• ముగ్గురి అరెస్ట్, 2250 కిలోల నల్లబెల్లం, 50 కిలోల పటిక పట్టివేత • కడ్తాల్ టోల్‌ప్లాజా ఎదుట వాహనాల తనిఖీలో వెలుగుచూసిన నాటసారా తయారీ వస్తువులు • వివరాలు వెల్లడించిన ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాథ్ చౌహాన్**

**కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 23):**
సామాన్యవర్గాల ప్రజల ఆరోగ్యానికి హానికలిగించే నాటుసారా తయారీ, విక్రయాలపై ప్రభుత్వం కఠినవైఖరి అవలంభిస్తున్నట్లు ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాథ్ చౌహాన్ తెలిపారు. దసరా పండుగ నేపథ్యంలో నాటుసారా తయారీకి ఉపయోగించే నల్లబెల్లం, ఆలం (పటిక) ఇప్పపువ్వు తదితర వస్తువులపై ఎక్సైజ్‌శాఖ ప్రత్యేక నిఘాతో పర్యవేక్షిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.నాటుసారా తయారీకి ఉపయోగించే నల్లబెల్లం, పటికను ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని వివిధ గ్రామాలకు తరలిస్తున్నట్లు అందిన విశ్వసణీయ సమాచారం మేరకు మంగళవారం తెల్లవారు జామున ఎక్సైజ్ సిబ్బందితో కలిసి కడ్తాల్ మండల కేంద్రం సమీపంలోని టోల్‌ప్లాజా ఎదుట వాహనాలను తనిఖీ చేయడం జరిగిందని సి.ఐ వివిరించారు. ఈసందర్భంగా టోల్‌ప్లాజా దగ్గర ఆగిన టిజి 07యు 2571 నంబర్ గల వాహనాన్ని సోదా చేయగా అందులో 65 బ్యాగులతో ఒక్కొక్క బ్యాగులో 30 కిలోలు మొత్తంగా 1950 కిలోల నల్లబెల్లంను గుర్తించినట్లు తెలిపారు. అదే వాహనంలో ఒక్కొక్క బస్తా తనిఖీ చేయగా చివరన 40 కేజీల ఆలం (పట్టిక) లభించిందని వెల్లడించారు.


టోల్‌ప్లాజా ఎదుట వాహనాలు తనిఖీ చేస్తున్న ఎక్సైజ్ సి.ఐ, పోలీసులు

కొద్దిసేపట్లోనే పి 28వై 6303 నంబర్ గల ఆటో వాహనంను ఆపి తనిఖీ చేయగా అందులో ఒక్కో బ్యాగులో 30 కిలోల చొప్పున 10 బ్యాగుల్లో 300 కిలోల నల్లబెల్లం పౌడర్‌ను గుర్తించడం జరిగిందని, అదేవిధంగా 10 కిలోల పటికను కూడ గుర్తించి అక్రమంగా నాటుసారా తయారీకి ఉపయోగించే నల్లబెల్లం, పటికను రవాణా చేస్తున్న రెండు వాహనాలను సీజ్ చేసి రవాణాకు పాల్పడుతున్న నిందితులు పి. మహర్షి, కె. కాశీం, యు. ఎల్ల స్వామిలను అరెస్ట్ చేసినట్లు సి.ఐ బద్యానాథ్ చౌహాన్ తెలిపారు. ఈ తనిఖీల్లో ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్‌కు చెందిన సబ్ ఇన్‌స్పెక్టర్ అరుణ్‌కుమార్, హెడ్ కానిస్టేబుల్ శంకర్, కానిస్టేబుళ్ళు లోక్య నాయక్, బాబు, ఉపేందర్, ఆమని తదితరులు పాల్గొన్నారని సి.ఐ వివరించారు.


పట్టుబడ్డ నిందితులు, వాహనాలు, నల్లబెల్లం, పటికతో సి.ఐ బద్యానాథ్ చౌహాన్

# వికసించిన విద్యా కుసుమం...



**మేడ్చల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 23)**
ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని నూతనకల్ గ్రామ నివాసి చిన్నోళ్ల భూషణం రేణుక దంపతుల కుమార్తె మనస్వి ఆల్ ఇండియా లెవెల్ లో నీట్ ఉత్తమ ర్యాంక్ సాధించి పిఎన్‌ఆర్ మెడికల్ కాలేజీ లో ఎంబీబీఎస్ కోటాలో ఫ్రీడ్ సీట్ సాధించింది. నిరుపేద కుటుంబంలో పుట్టి నూతనకల్ జడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి 10 జీపీఏతో ఉత్తీర్ణత సాధించి, తాండూర్‌లోని గురుకుల కళాశాలలో కాలేజ్ టాపర్‌గా నిలిచింది. చదువుకు పేదరికం అడ్డు రాదని మనస్విని చూస్తే తెలుస్తుంది. మారుమూల గ్రామంలో అత్యంత పేద కుటుంబం నుండి ఎన్నో అవరోధాలను ఎదుర్కొని తన తల్లిదండ్రుల సహకారంతో ఉన్నత విద్యను అభ్యసించి, ఆడపిల్లకు చదువు వద్దని చెప్పే ఈ కాలంలో తనకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తన తల్లిదండ్రుల యొక్క ఆకాంక్ష. తనలాంటి ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తుంది. నాతల్లిదండ్రుల యొక్క సహకారం, మా యొక్క నూతనకల్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల సూచనలతో వారు చూపించిన మార్గంలో ప్రయాణించడం వల్ల ఎంబీబీఎస్‌లో సీటు సాధించగలిగాను. తల్లిదండ్రులకు మరియు నా గురువులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

# చెరువును కమ్మేసిన గుర్రపు డెక్క...



**మేడ్చల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23):**
మేడ్చల్ పట్టణంలోని కింది బస్సులో ఉన్న ఎర్ర చెరువు గుర్రపుడెక్కతో నిండిపోయి పచ్చదనంతో ఆహ్లాదాన్ని పంచుతుంది. పూర్తిగా గుర్రపు డెక్కతో నిండిపోవడంతో అక్కడ చెరువు మొత్తం కనిపించకుండా వ్యాపించింది. గుర్రపు డెక్క వలన చెరువులోని నీరు పూర్తిగా కలుషితం అవ్వడమే కాక చెరువులోని జీవరాశుల కు ప్రాణవాయు అందకుండా పోతుంది. చెరువులో నీటి సామర్థ్యం తగ్గి చెరువు పై ఆధారపడిన మచ్చ కారుల యొక్క జీవనాధారం చేపలను పడుతూ జీవనం సాగిస్తుంటారు గుర్రపుడెక్క వలన చెరువులో చేపలు వృద్ధి చెందక వారి కుటుంబ పోషణ భారమైపోతుందని మసకారులు వాపోతున్నారు. ఈ గుర్రపుడెక్క వల్ల స్థానికంగా నివాసం ఉండే పిల్లలు ఆడుకుంటూ ప్రమాదవశాత్తు చెరువులోకి నీటి నీరు ఎక్కడుందో తెలియక అందులోకి దిగి ప్రమాదాలకు గురి అవుతున్నారని స్థానికులు తెలియజేస్తున్నారు.అధికారులు తక్షణమే స్పందించి ఈ గుర్రపు డెక్కన్ తొలగించాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# వైభవంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

**జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23):**
బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అతి ప్రాచీనమైన మామిడిపల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని రెండవ రోజు మంగళవారం వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ధ్వజారోహణం, అగ్ని ప్రతిష్ట, ఆవాసనం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం విష్ణు సహస్రనామ పారాయణం, దేవత ఆహ్వాన కార్యక్రమాలు నిర్వహించారు.

24 బుధవారం ఉదయం 11 గంటలకు స్వామివారి తిరు కళ్యాణం జరగనుందని, ఈ వేడుకలకు వివిధ రాజకీయ నాయకులు హాజరవుతారని ఆలయ చైర్మన్ కళ్లెం నరేష్ గౌడ్ తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి స్వామివారి కల్యాణాన్ని వీక్షించాలని



తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో మురళీకృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు చీమలదారి చెన్నయ్య, గౌండ్యాల శేఖర్ ముదిరాజ్, ఎలిగపల్లి అనిత, కానుగుల భాస్కర్, గుర్జని రాధిక, అర్చకులు సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు కలిగించకుండా పత్తి పంటను కొనుగోలు చేయాలి...

### జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ఆదేశం

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23):** రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండ రైతులు పండించిన పత్తి పంటను కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. మంగళవారం కలెక్టరెట్ సమావేశం హాలు నందు పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులు, ట్రేడర్లతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ముందస్తు చర్యల్లో భాగంగా అన్ని రకాల ఏర్పాట్లను చేసుకోవాలని అధికారులకు సూచించారు.జిల్లా లో సుమా రుగా 2లక్షల 46 వేల 725 ఎకారాలలో పత్తి సాగు ఐనదని, 2 లక్షల 68 వేల 282 మెట్రిక్ టన్నుల పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉందని, 2025-26 సం, సీజన్ పత్తి కొనుగోలు ప్రారంభం కానున్న దృష్ట్యా జిన్నింగ్ మిల్లులు వద్ద అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలనీ ఆదేశించారు. పత్తి కొనుగోళ్లకు రైతుల ఆధార్ ప్రమానికమని, రైతులందరు తమ బ్యాంకు అకౌంట్ ఖాతాలను ఆధార్ తో అనుసంధానం చేసుకునే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆన్ లైన్ లో ఫీడు కాని రైతుల లిస్టు కు ఏఇ ఓ సర్టిఫై చేస్తే ఆన్ లైన్ దృవీకరణ ఇవ్వాల్సి ఉంటుందని, నకిలీ దృవీకరణ సర్టిఫికేట్‌లు జారి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం గ్రేడ్ వన్ కు మద్దత్తు దర రూ 8110 /-లు ,గ్రేడ్ -2 రకానికి రూ 7710 /- ప్రతి క్వింటాలు కు మద్దత్తు దర నిర్ణయించడం జరిగిందన్నారు. ప్రతి పత్తి మిల్లు వద్ద ముందస్తుగా తూకం యంత్రాల పని తీరును పరిశీలించుకోవాలని, తూనికలు కొలతల శాఖ అధికారులకు ఆదేశించారు. అగ్ని ప్రమాధాలు సంభావించకుండ ఫైర్ శాఖ ఏర్పాట్లు చేయాలనీ సూచించారు. పోలీస్, రవాణా అధికారులు ట్రాఫిక్ సమస్యలు తలేత్త కుండా



జిన్నింగు మిల్లుల వద్ద తగు ఏర్పాట్లు చేయాలనీ, పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని సదుపాయాలు కల్పించాలని సూచించారు. పత్తి కొనుగోలు కు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 14 జిన్నింగ్ మిల్లుల నుండి, సి.సి.ఐ. ద్వారా ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం కొనుగోలు ప్రారంభమ వుతుందన్నారు.అన్ని శాఖల అధికారులు రైతుల కోసం పని చేయాలన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పి రాములు నాయక్, అసిస్టెంట్ మేనేజర్ సిసిఐ ప్రజక్త, మార్కెటింగ్ అధికారి సారంగపాని, వ్యవసాయ అధికారి రాజా రత్నం ,మార్కెట్ కమిటి చైర్మెన్లు, కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు విద్యుత్, రవాణా, పోలీస్, అధికారులు, ట్రేడర్లు తదితరులు పాల్గొన్నారు.



# పట్నం మహేందర్ రెడ్డికి కాంగ్రెస్ నేత మహిపాల్ రెడ్డి శుభాకాంక్షలు..

షామిర్ పేట, మేజర్ న్యూస్ (సెప్టెంబర్,23): తెలంగాణ శాసనమండలి చీఫ్ విప్ పట్నం డా.మహేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# జన హృదయ నేతకు జన్మదినం

**పెద్దేముల్ నుండి భారీగ తరలిన నాయకులు**



పెద్దేముల్,మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 23)ః జన హృదయ నేత ... మాజీ మంత్రి ... ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డికి మంగళవారం పెద్దేముల్ మండల నాయకులు హైద్రాబాద్‌లోని తన నివాసంలో ఘనంగా జన్మదిన శుభ కాంక్షలు తెలపి, శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్, ప్రస్తుత పెద్దేముల్ మండల తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ లక్ష్మారెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ నారాయణరెడ్డి, పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి, మారేపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యుడు కోమ్ము గోపాల్‌రెడ్డి, కోటపల్లి ఏఎంసీ మాజీ చైర్మన్ బుజ్జమ్మ, మాజీ సర్పంచ్‌లు ఇందూరు ప్రకాశం, కందనెల్లి మోహన్‌రె డ్డి, మండల పార్టీ మాజీ అధ్యక్షులు రుద్రారం అంజిల్‌రెడ్డి, దాసరి నర్సిములు, సీనియర్ నాయకుడు మాదారం సంజీవరెడ్డి, కందనెల్లి రాజు, గాజీపూర్ మాజీ ఉప సర్పంచ్ లాల్‌రెడ్డి, గాజీపూర్ విష్ణువర్ధన్‌రెడ్డి , నల్ల వెంకటరెడ్డి, బోల్లం రాజవర్ధన్‌రెడ్డి, కుమ్మరి విఠల్, నహీంతో పాటు తదితరులు పాల్గోన్నారు.

## బతుకమ్మ పండుగ మహిళల ఆత్మీయత, సమైక్యతకు ప్రతీక

**... జిల్లా కలెక్టర్ కార్యాలయంలో**

**అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 23) :**

"బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మీయత, సమైక్యతకు ప్రతీక. ఇది కేవలం పూల పండుగ మాత్రమే కాదు, మహిళల సాధికారతకు, సమాజంలో వారి పాత్రకు ప్రతీక" అని అధికారులు పేర్కొన్నారు. బతుకమ్మ ప్రకృతి సమతుల్యత, పర్యావరణ పరిరక్షణకు సూచిక అని వారు అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళ వారం జిల్లా యంత్రాంగం తరపున బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. జిల్లా పంచాయతీరాజ్, ఉద్యానవన, తూనికలు కొలతలు, కార్మిక శాఖలతో పాటు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా హౌస్ కీపింగ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో తెలంగాణ సాంప్రదాయాలు, సంస్కృతి ప్రతిబింబించాయి. బతుకమ్మల అలంకరణ, పాటలు, నృత్యాలతో కార్యక్రమం ఉత్సాహ భరితంగా కొనసాగింది. మహిళా సిబ్బంది సమిష్టిగా బతుకమ్మ ఆడుతూ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి ఝాన్సీరాణి, జిల్లా ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్ రాధిక, కలెక్టరేట్ మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## రోప్ స్కిప్పింగ్ ఛాంపియన్ విజేతగా రోటర్ డ్యామ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు






**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(సెప్టెంబర్, 23):** చౌదరిగూడ లోని రోటర్ డ్యామ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో నాల్గవ రాష్ట్రస్థాయిలో రోప్ స్కిప్పింగ్ ఛాంపియన్ షిప్ పోటీలను నిర్వహించారు. తెలంగాణ రోప్ స్కిప్పింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించిన ఈ పోటీలలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలలో రోటర్ డ్యాం స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి ఛాంపియన్ షిప్‌ను అందుకోగా దేవేంద్ర స్కూల్ విద్యార్థులు ద్వితీయ స్థానంలో మెరీడియన్ విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా రోటర్ డ్యాం స్కూల్ ప్రిన్సిపల్ రూపా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లోనూ తమ ప్రతిభను చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్, మేజర్ న్యూస (సెప్టెంబర్, 23): మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ డాక్టర్ భద్రారెడ్డి జన్మదినం సందర్భంగా ఆయనను మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి నగరంలోని నివాసంలో కలిసి శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. డొంకని బిక్షపతి గౌడ్, ఎలుసాని ఐలయ్య యాదవ్, బొడిగె శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా పండుగకు ఊరికి వెళుతున్నారా? జాగ్రత్త

### ... జీనోమ్ వ్యాలీ సీఐ గోపగాని గురువయ్య



శామీర్ పేట, మేజర్ న్యూస్( సెప్టెంబర్, 23) దసరా పండుగ సందర్భంగా సొంత ఊర్లకు వెళ్లే సమయంలో ప్రతి ఒక్కరు దొంగతనాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జినోమ్ వ్యాలీ(తుర్క పల్లి) సీఐ గురువయ్య సూచించారు. సందర్భంగా ఆయన మాట్లాడు తూ... పండుగ సమయంలో సొంత ఊర్లకు వెళ్లాల్సి వస్తే బంగారం, వెండి, ఆభరణాలు, డబ్బులు బ్యాంకు లాకర్లు భద్రపరుచుకోవాలని, లేదంటే ఇంట్లో రహస్య ప్రదేశాల్లో దాచుకోవాలని అన్నారు. తాళం వేసి ఊరికి వెళ్తే పోలీస్ స్టేషన్లో తప్పకుండా సమాచారం ఇవ్వాలి అన్నారు. గ్రామాలు, కాలనీలలో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. బైక్‌లకు తాళాలు వేసి ఇంటి ఆవరణంలో పార్క్ చేయాలన్నారు. నమ్మకమైన వాచ్ మెన్‌లను నియమించుకోవాలన్నారు. అత్యవసర సమయంలో టోల్ ఫ్రీ నెం 100కి డయల్ చేయాలన్నారు.

## ఘనంగా ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు





**వికారాబాద్ డెస్క్,మేజర్ న్యూస్:(సెప్టెంబర్ 23):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం నగరంలోని మంత్రి నివాసంలో నిర్వహిం చిన జన్మదిన వేడుకల్లో జుంటుపల్లి, పగిడిపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు బొకేలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.జుంటుపల్లి మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా నాయకులు తరలివెళ్లి మహేందర్ రెడ్డికి పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానించారు. అనంతరం మాజీ జెడ్పీ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డిని మర్యాదపూర్వ కలిశారు.ఈ కార్యక్రమంలో బాలకృష్ణ గౌడ్,సిదయ్య గౌడ్, వెంకట్ రాములు,అప్తగిరి రాజు,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంగళ గౌరి దేవిగా తుల్జా భవాని మాత



పెద్దేముల్, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 23)ః పెద్దేముల్ మండల పెద్దేముల్‌తండాల్లో తుల్జా భవాన్ని దేవాలయంలో షరణు నవ రాత్రులో భాగంగా మంగళవారం తుల్జా భవాన్ని మాతకు పూజారి రాజు పంతులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. నవ రాత్రులో భాగంగా తుల్జా భవాన్ని అమ్మవారిని మంగళ గౌరి దేవిగ అవతార మెత్తించారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించటం జరుగుతుందని పూజారి రాజు పంతులు తెలియచేశారు. పది సంవత్సరాల నుండి నవ రాత్రుల ఉత్సవాల కార్యక్రమం పెద్దేముల్‌తండా తుల్జా భవాన్ని దేవాలయంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామస్లు ,భక్తులు వచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గోనడంతో పాటు , నవ రాత్రులో భాగంగా ప్రత్యేక పూజలు చేయించుకోవచ్చని పూజారి పంతులు భక్తులకు తెలియచేశారు. 2016 సంవత్సరంలో తుల్జా భవాని మాత దేవాలయంను నిర్మాంచారు.అప్పటి నుండి నవ రాత్రి ఉత్సవాలతో పాటు శ్రావణ మాసం పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు ఎవరైన ఈ కార్యక్రమంలో పాల్గోని తీర్థ ప్రసాదాలు స్వీకరించ వచ్చని రాజు పంతులు తెలియచేశారు.

### నిండు గర్భిణీ మృతి కేసులో

## నిర్లక్ష్యం చేసిన డాక్టర్‌పై వేటు...

### సీరియస్‌గా ఉన్నపై అధికారులు



**తాండూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23):** తాండూరు పట్టణంలోని మాత శిశు అస్పత్రిలో రెండు రోజుల క్రితం డాక్టర్ నిర్లక్ష్యంతో నిండు గర్భిణీ తో పాటు పొట్టలో ఉన్న పాసి పాప మృతి చెందిన కేసులో డ్యూటీలో ఉన్న డాక్టర్ మంజులా పై మంగళవారం నాడు వేటు పడింది. ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన నిండు గర్భిణీ విషయంలో తీవ్ర నిర్లక్ష్యం చేయడంతో ఆమె బంధువులు పిర్యాదు చేయడంతో విచారణ బృందం విచారణ చేపట్టడంతో డాక్టర్ అశ్రద్ధ ఉన్నట్లు తెలడంతో ఆమెపై వేటు వేశారు. విచారణ బృందం పూర్తి విచారణ చేసి వెను వెంటనే వేటు వేశారు.నిండు గర్భిణీ మృతి కేసులో ప్రభుత్వం సీరియస్‌గా వ్యవరించడంతో వేటు తప్ప లేదు.